స్థాపితం : 1930 LONGEST LIVING NEWS PAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 77 సంచిక :38 22.9.2006 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

**డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు**

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరెన్నో వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

*మరీ ఇంత నపుంశకులై పోయారేమిటి మన పోలీసులు?*

# నెల్లూరులో కడప రౌడీల వీరంగం!

అర్ధరాత్రి పన్నెండు గంటల సమయం. ఊరంతా నిద్ర పోతున్నది. ఒక లారీ, రెండు సుమో కార్లు దడదడ శబ్దం చేసుకుంటూ సర్రున వచ్చి ఆగాయి. దాదాపు వంద మంది వాటిలోనుంచి దిగారు. వారందరి చేతులలో కర్రలు, కత్తులు, వేట కొడవళ్లు, కారంపొడి పొట్లాలు వున్నాయి. బహుశా బాంబులు కూడా జేబులలో వుండి వుండవచ్చు. రాగానే, ఆ వీధిలో కరెంటు తీసి వేశారు. ఫోన్ వైర్లు తెంపి పారేశారు. వచ్చిన వారిలో కొందరు ఆ ఇంటి మీద దాడి చేశారు. తతిమా వారు బృందాలు బృందాలుగా విడిపోయి, చుట్టుప్రక్కల ఇళ్ల గుమ్మాల ముందు నిలబడ్డారు. అలికిడికి లోపల నుంచి బయటకు రాబోయిన ఇరుగు పొరుగు వారిని కర్రలతో బెదరించి, లోపలకు నెట్టివేశారు. దాడి జరిపిన ఇంటిలోని వారందరినీ బలవంతంగా బయటకు ఈడ్చుకొంటూ వీధిలోకి తోసివేసి, కాపలాగా నిలబడ్డారు. వారి వెంట వచ్చిన బుల్‌డోజర్, ఆ ఇంటిని కూలగొట్టడం ప్రారంభించింది. కాపలా వాళ్లను తప్పించుకొని ఒక పిల్లవాడు పరుగు పరుగున పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. కానీ పోలీసులు ఆ పిల్లవాడిని పట్టించుకోలేదు. ఇరుగు పొరుగు వారిలో కొందరు సెల్‌ఫోన్ల ద్వారా పోలీస్‌స్టేషన్‌కు, కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. కానీ ఒక్క పోలీసు కూడా ఛాయలకు రాలేదు. ఇల్లు నేలమట్టం చేసేవరకు పోలీసులకు గుడ్డి, చెముడు వచ్చాయి.

ఇదేదో సినిమా కథ కాదు. చాలా సినిమాలలో గూండాలు, రాజకీయవాదులు, పోలీసులు కలిసి ఇటువంటి దురాగతాలు చేసే సన్నివేశాలు చూడడం వల్ల, ఇదీ ఆ బాపతు సినిమా కథ అనుకోవడంలో తప్పేమీ లేదు. కానీ ఇది నిజంగా జరిగిన కథ. ఎక్కడో కడప, కర్నూలు ఫ్యాక్షన్ గ్రామాలలో కాదు, నాగరికతకు పేరు పొందిన మన నెల్లూరు నగరం నడిబొడ్డున జరిగిన దుర్మార్గ ఘటన.

మినీ బైపాస్ రోడ్డులో పి.టి.రంగరాజన్ పెట్రోల్ బంకు ఎదురు సందులో వున్న మాజీ మునిసిపల్ కౌన్సిలర్ కిన్నెర కృష్ణమూర్తి ఇంటిపై జరిగిన దాడి తీరు ఇది. శ్రీనివాస అగ్రహారం క్రిందకు వచ్చే ఈ ఇంటిలో కృష్ణమూర్తి కుటుంబం గత అరవై ఏళ్లుగా కాపురం వుంటున్నారట. పాశర్లపూడి వర్ధనమ్మ అనే బ్రాహ్మణ మహిళకు చెందిన ఈ స్థలాన్ని కృష్ణమూర్తి తండ్రి 1948 ప్రాంతంలో నేల బాడుగకు తీసుకుని ఇల్లు కట్టుకున్నాడట. ఇప్పుడు వారిద్దరూ లేరు. ఎప్పుడో గతించారు. ఆ బ్రాహ్మణ మహిళకు వారసులు కూడా లేరట. ఇంతకాలం దాని జోలికి ఎవరూ రాలేదు. ఇప్పుడు హఠాత్తుగా గడ్డం ప్రసాద్ అనే శెట్టిగుంట రోడ్డు నివాసి ప్రత్యక్షమై, ఎప్పుడో చనిపోయిన వర్ధనమ్మకు వారసులు వున్నట్లు, వారి వద్ద ఈ స్థలాన్ని తాను కొనుగోలు చేసినట్లు చెప్పి, ఇళ్లు ఖాళీ చేయమని కృష్ణమూర్తిని ఒత్తిడి చేశాడట. దానిపై నగరంలో కొందరు పెద్ద మనుషుల వద్ద మధ్యస్థాలు కూడా నడిచాయి. అవి నడుస్తుండగానే, అరవై ఏళ్లుగా కాపురం వుంటున్న స్థలంపై తనకు హక్కు వుందని కోర్టులో కేసు దాఖలు చేశాడు కృష్ణమూర్తి.

దాదాపు కోటి రూపాయల విలువ చేసే ఈ స్థలాన్ని ఎట్లైనా దక్కించుకోవాలని తాపత్రయ పడిన గడ్డం ప్రసాద్, ఇంత దుర్మార్గానికి దిగినట్లున్నాడు. కడప జిల్లా బద్వేలు పరిసర గ్రామాలకు చెందిన కిరాయి రౌడీలను ఇందుకోసం రంగంలోకి దింపాడట. నెల్లూరు ట్రంకురోడ్డులోని

తరువాయి 7వ పేజీలో

> **నెల్లూరు చరిత్రలో ఎప్పుడూ ఇటువంటి దౌర్జన్యం కనీవినీ ఎరగలేదు. గూండాలను పెట్టి ఇల్లు కూల గొట్టడం ఏమిటి? ఏ కాలంలో వున్నాం మనం? ఇదేమైనా ఆటవిక రాజ్యమా?**



దౌర్జన్యానికి పరాకాష్ఠ ఇంట్లోని సామాన్లను బయటపడేసి బీరువాలో సొత్తు దోచుకెళ్లడం.



శ్రీనివాస అగ్రహారంలో రౌడీలు ధ్వంసం చేసిన మాజీ కౌన్సిలర్ కృష్ణమూర్తి ఇంటి ముందున్న కొట్టు.



# సుబ్బిరామిరెడ్డి జన్మదినం ఎందరికో పండుగ దినం!

అందరికీ దసరా పండుగ మరొక పక్షం రోజులు ఉంటే విశాఖకు మాత్రం ముందే వచ్చేసింది. తిక్కవరపు సుబ్బిరామిరెడ్డిగారు జన్మదిన వేడుకల సందర్భంలో అందరికీ అభిమానపాత్రుడైన కళాబంధు దసరాకు కూడా సరదా పుట్టించారో, ఏమో ఆ పండుగ కూడా విశాఖపక్షం నడిచింది. సుబ్బిరామిరెడ్డి



పుట్టిన రోజు వేడుకల ద్వారా దసరా సరదాలను నగరానికి తెచ్చేసింది. అసలే ఆదివారం, ఆపై కేంద్రమంత్రి టి.సుబ్బిరామిరెడ్డి, జన్మదినం దీంతో విశాఖ నగరం సముద్రంతో పోటీపడి మరీ ఉప్పొంగింది. ఉదయం, సాయంత్రం జరిగిన సుబ్బిరామిరెడ్డి జన్మదిన వేడుకల




సభా ప్రాంగణమంతా జనమయమయ్యింది. ఎక్కడెక్కడి నుంచో ప్రముఖులు విచ్చేసి సుబ్బిరామిరెడ్డిని ఆశీర్వదించారు. నగరంలో ఆదివారం సుబ్బిరామిరెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా, ఉదయం కళాభారతిలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు జనసందోహం పెద్ద ఎత్తున హాజరైంది. మైసూరు దత్తపీఠాధిపతి గణపతి శ్రీసచ్చిదానంద స్వామి వారు ప్రత్యేకంగా హాజరై సుబ్బిరామిరెడ్డి పుట్టిన రోజు వేడుకలలో పాలు పంచుకోవడంతో పాటు నిండైన ఆశీర్వచనాన్ని అందించారు. అలాగే, పుష్పగిరి, ముక్కామల క్షేత్రం, గరివిడి సూర్యపీఠం, విశాఖ శారదా పీఠాల నుంచి విచ్చేసిన పీఠాధిపతులు సుబ్బిరామిరెడ్డి సేవా స్ఫూర్తిని, ఆధ్యాత్మిక భక్తిని కొనియాడారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గడించిన వివిధ దేవాలయాలకు చెందిన ప్రధాన అర్చకులను సుబ్బిరామిరెడ్డి సత్కరించడం ఆయనలోని ఆధ్యాత్మికతకు అద్దం పడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినిమా నటీమణులు అంజలిదేవి, బి.సరోజాదేవి, వాణిశ్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇక, సాయంత్రం పోర్టు కళావాణి ఆడిటోరియంలో జరిగిన సభలో తొక్కిసలాటతో సగం మంది బయటే నిలిచి వీక్షించాల్సి వచ్చింది. ఇక్కడ వేలాదిగా జనం తరలి రావడంతో సభాస్థలి ఏ మాత్రం సరిపోలేదు. దీంతో, ప్రముఖులు సైతం నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు, పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు, డాక్టర్ సి.నారాయణరెడ్డితో పాటు మహామహులు హాజరై సుబ్బిరామిరెడ్డిని దీవించారు. ఇటీవల దివంగతులైన ప్రముఖ సినీనటుడు, రాజకీయవేత్త సునీల్‌దత్‌కు ప్రకటించిన జాతీయ సమైక్యత అవార్డును ఆయన కుమార్తె ప్రియాదత్ అందుకున్నారు. అలాగే, మరొక ప్రముఖ హిందీ నటీమణి షబానా ఆజ్మీకి, ప్రముఖ హిందీ సినీ గేయ రచయిత జావేద్ అక్తర్‌లకు జాతీయ సమైక్యత అవార్డులను అందచేశారు. జీవితకాలానికి సరిపడ నటనను వెండితెరపై పండించి సీతామహాదేవిగా తెలుగు ప్రజల గుండెలలో నిలిచిపోయిన సుప్రసిద్ధ నటీమణి అంజలీదేవికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఈ సభలో అందచేశారు.

ప్రముఖ హిందీ నటీమణి షర్మిలా ఠాగూర్‌కు కూడా అవార్డును బహూకరించారు. ఈ సభలో పాల్గొన్న వక్తలు సుబ్బి

## శివుడు కరుణించాడు

విశాఖలో శ్రీ శారదా పీఠంలో మూడు రోజులు కఠోర దీక్షతో సుబ్బిరామిరెడ్డి చేసిన యాగ ఫలితంగా విశాఖలో భారీ వర్షాలు కురిశాయి. 17న జన్మదినోత్సవసమయంలో ఉదయం, సాయంత్రం ఓంకారనాదం చేసి సుబ్బిరామిరెడ్డి వర్షం లేకుండాచేశారు. అదేవిధంగా వర్షం మూలంగా విశాఖలో 16తేది వరకూ ల్యాండ్ కాని విమానాలు 17న ల్యాండ్ కావడం కూడా పరమ శివుని మహిమే!

రామిరెడ్డి సేవా తత్పరత అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఒకవైపు విస్తారంగా వానలు కురుస్తున్నా ఆహ్వాన పత్రాలలో ప్రచురించిన ప్రముఖులంతా హాజరు కావడం సుబ్బిరామిరెడ్డి పట్ల వున్న అభిమానాన్ని తెలియచేసింది. కుంభవృష్టి కురుస్తున్నా సుబ్బిరామిరెడ్డి సభలకు మాత్రం వరుణుడు ఏ మాత్రం ఆటంకం కలిగించలేదు. ఉదయం, సాయంత్రం సభా సమయాలలో మాత్రం కాస్త తెరిపివ్వడంతో జనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పోయింది. ప్రతీ సంవత్సరం మాదిరిగానే జనం తండోపతండాలుగా వచ్చేందుకు వాతావరణం పూర్తిగా అనుకూలించింది. దీంతో సుబ్బిరామిరెడ్డి జన్మదిన వేడుకలు విజయవంతంగా జరిగాయి.

విశాఖ దత్తపుత్రుడు అని అనిపించుకున్న సుబ్బిరామిరెడ్డి తన జన్మదిన వేడుకల సందర్భంగా అవే మాటలను ఉద్ఘాటించారు. విశాఖ ప్రజానీకం అంటే తనకు ఎనలేని అభిమానమని తన పుట్టిన రోజున కుటుంబ సభ్యులతో గడపడం కంటే విశాఖవాసుల సమక్షంలో ఉండడమే ఎక్కువ ఆనందాన్ని ఇస్తుందని ఆయన చెప్పారు. తాను విశాఖలోనే గత ఇరవై ఏళ్లుగా పుట్టిన రోజులు జరుపుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు.



విశాఖపట్నం సర్వతోముఖాభివృద్ధికి కేంద్రమంత్రిగా, జాతీయ కాంగ్రెస్‌లో ముఖ్య నాయకునిగా విశేషంగా పాటుపడతానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పుట్టినరోజు ఎవరికైనా పండుగే కానీ, ఎదుటివారి ఆనందం చూడడమే తనకు అసలైన పండుగని ఆయన



చెప్పారు. ఢిల్లీలో ఉన్నా తాను విశాఖలోని ఏ గల్లీని మరచిపోనని, అర్ధరాత్రి ఫోను చేసినా సరే పలుకుతానని, సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు. పాతికేళ్ల క్రితం విశాఖపట్నంలో అడుగిడిన రెడ్డి గడచిన కాలమంతా ఈ ప్రాంతాన్ని తన సొంత గడ్డను చేసుకున్నారు. ఇటు సాంస్కృతికంగా, రాజకీయంగా, ఆధ్యాత్మికంగా విశాఖ గడ్డకు కీర్తి ప్రతిష్ఠలను తీసుకు వచ్చేందుకు అవిరళ కృషి చేశారు. ఏ కార్యక్రమం జరగాలన్నా విశాఖనే వేదికగా చేసుకోవడం ద్వారా హైదరాబాద్ తర్వాత విశాఖకు గుర్తింపు తీసుకు రావడంలో సుబ్బిరామిరెడ్డి యథాశక్తి పాటుపడ్డారని చెప్పవచ్చు. విశాఖలో జనానికి దాహార్తిని తీర్చడంతో ఆరంభమైన సుబ్బిరామిరెడ్డి సేవలు అనంతర కాలంలో బహుముఖంగా విస్తరించాయి. విశాఖలో పల్లె పల్లెలలోని దేవాలయాల పునరుద్ధరణతో పాటు, మసీదులను, చర్చిలను కూడా సమానంగా ఆదరించి అభివృద్ధి చేశారు. అదేవిధంగా విశాఖకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు తీసుకురావడంలోనూ కృతకృత్యులయ్యారు. నెల్లూరులో పుట్టినా హైదరాబాద్‌లో గడిపినా విశాఖనే తన పుట్టిన ప్రాంతంగా చేసుకుని సుబ్బిరామిరెడ్డి చేస్తున్న ప్రగతి కార్యక్రమాలు ఇతరులకు సైతం స్ఫూర్తిదాయకంగా మారానునడంలో సందేహం లేదు.

మా సుబ్బిరామిరెడ్డి గారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలతో...

G.V.Krishna Reddy
G.V.Sanjay Reddy
and Family
GVK
GVK Industries Limited

PENNA CEMENTS
Limited

Magunta
Srinivasulu Reddy
MP
(Lok Sabha)

Priya
Cement
Complete Strength
For Your construction

# రాష్ట్ర కాంగ్రెస్‌లో సంక్షోభం

## మంత్రిత్వాల తంటా

ముందు నుయ్యి... వెనుక గొయ్యి... మంత్రివర్గ విస్తరణ జరిపితే ఒక సమస్య. జరపకపోతే మరొక రకం తంటా. ఎటు పోవాలో పాలుపోవడం లేదు ముఖ్యమంత్రికి. విజయదశమి ప్రాంతంలో విస్తరణ జరుపుతానని నెల క్రితమే చెప్పారాయన. అప్పటికీ ఇప్పటికీ రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తెలంగాణా వుద్యమం ఊహించని స్థాయిలో ఊపందుకున్నది. టిఆర్ఎస్‌తో పేచీ ముదిరిపోయింది. ఈ దశలో విస్తరణ అంటే తెలంగాణా ఎమ్మెల్యేలకు భారీగా అవకాశం ఇవ్వాలి. అయితే ఎంత మందికి ఇస్తే ఇంక అంత మంది అలిగి కూర్చొనే సూచనలు కన్పిస్తున్నాయి. అదే జరిగితే ఊరికొక సర్వే సత్యనారాయణ పుట్టుకొని వస్తాడు. ఎమ్పీల గోల కంటే, ఎమ్మెల్యేల తిరుగుబాటు మహా ప్రమాదకరం. దిగువ స్థాయిలో, కార్యకర్తలపై దాని ప్రభావం పడుతుంది. ఉద్యమం మరింత ముమ్మరమౌతుంది. రోజూ రచ్చలతో వేగాలి. తెలంగాణావాదులకు మాత్రం ఇచ్చి, ఆంధ్ర వాళ్లను వదిలి పెడితే, వారు మాత్రం ఎందుకు ఊరకుంటారు. ఏదో ఒక రాజకీయ పుందు పెట్టకుండా వుండరు.

అట్లని విస్తరణ మరొకసారి వాయిదా వేసినా ఫలితం వుండేటట్లు కన్పించడం లేదు. ఎమ్మెల్యేలలో ఓపిక నశించి పోయింది. పైగా తెలంగాణా వాదులకు భయపడి మానుకున్నారన్న ప్రచారం జరుగుతుంది. అది ప్రభుత్వాన్ని బలహీన పరచడమే కాదు, పోతిరెడ్డిపాడు

తరువ 7వ పేజీలో

తెలంగాణా వివాదాన్ని కాంగ్రెస్ ఎమ్పీలు తెలిసో, తెలియకో తిప్పిన మలుపులు ఆ పార్టీని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశాయి. నిజామాబాద్ ఎమ్పీ మధుగౌడ్ మొదటగా ఈ కంఠీరీగల తుట్టె కదిపాడు. సిద్దిపేట ఎమ్పీ సర్వే సత్యనారాయణ దాన్ని అందుకున్నాడు. విజయవాడ ఎమ్పీ లగడపాటి రాజగోపాల్ భరతవాక్యం పలికాడు. ఒకరకంగా అది కాంగ్రెస్ ప్రతిష్టకు; ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య సోదర భావానికి కూడా భరతవాక్యం క్రిందనే లెక్క

ఈ ఎమ్పీలందరూ ఒకేసారి తెలంగాణా సమస్యను తమ భుజాల మీదకు ఎందుకు ఎత్తుకున్నారు అన్నది ప్రశ్న. తెలంగాణా మీద ప్రేమతోనో, భయంతోనో వీరు స్పందించ లేదనడం నిజం. ఒక్కొక్కరు ఒక్కొక్క రకం స్వంత ప్రయోజనం మనసులో పెట్టుకుని మాటలు పేలారన్నది పరిశీలకుల భావన. కారణం ఏదైనా వీరి వల్ల తెలంగాణా వాదనకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. కాంగ్రెస్‌లో అంతః కలహాలకు నాందీ ప్రస్తావన జరిగింది. ఈ పరిణామాలు టిఆర్ఎస్‌కు మహదానందం కల్గిస్తున్నాయి. కాగల కార్యం గంధర్వులు నెరవేర్చారన్నట్లుగా సంతోషపడి పోతున్నాడు కెసిఆర్. తమ వుద్యమంలో హింసకు తావు ఏర్పడితే మొదటికే మోసం వస్తుందన్న సంగతి కెసిఆర్‌కు బాగా తెలుసు. ఆంధ్రవాసుల పట్ల ద్వేషపూరిత ప్రచారం కూడా ప్రమాదకరమన్న నిజమూ తెలుసు. లగడపాటి రాజగోపాల్ ఆ పుణ్యం కట్టుకున్నాడు. ఆంధ్రుల మీద తెలంగాణా దాడులకు శ్రీకారం చుట్టే పరిస్థితి కల్పించాడు. దీన్ని టిఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణా జిల్లాలన్నిటిలో కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల ఘెరావ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. విద్యుత్ మంత్రి షబ్బీర్ అలీని ఆయన స్వంత ఊరైన

> **ప్రత్యేక తెలంగాణా వివాదంతో కాంగ్రెస్‌లో అంతః కలహాలకు నాందీ ప్రస్తావన జరిగింది. ఈ పరిణామాలు టీఆర్ఎస్‌కు మహదానందం కల్గిస్తున్నాయి.**

కామారెడ్డిలోనే ఘెరావ్ చేసి సంచలనం సృష్టించారు. పల్లెలకు వెళ్తే తమ గతి కూడా అంతే అనే భయాందోళనలకు లోనౌతున్నారు ఎమ్మెల్యేలు. మంత్రులకు వున్నంత భద్రతా ఏర్పాట్లు వారికి వుండవు కదా. ఆందోళనకారులు చుట్టుముట్టడం అంటూ జరిగితే, అది కేవలం నినాదాలకు మాత్రం పరిమితం అవుతుందని భావించలేము. ఆవేశంలో పరిస్థితి ఎట్లయినా దారి మళ్లవచ్చు. అందువల్ల కొంతకాలం ఊళ్లకు వెళ్లకుండడమే మేలు అనుకొంటున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.

ఈ పరిణామాలన్నీ తెలంగాణా వాదాన్ని బలోపేతం చేస్తున్నాయి. వీటి వల్లనే రాష్ట్ర విభజన జరిగిపోతుందని కాదు కానీ, రాష్ట్రంలో ఒక విధమైన అశాంతి రేకెత్తే అవకాశం వుంది. ప్రభుత్వ నిర్వహణకు, పరిపాలనకు పెద్ద చీకాకు అది.

తమ పరిధులు మరిచి రెచ్చిపోయిన ఎమ్పీలు ముగ్గురినీ అధిష్టాన వర్గం ఏమీ అనకపోవడం, మందలించకపోవడం ముఖ్యమంత్రికి మనసు కష్టం కల్గిస్తున్నది. దిగ్విజయ్‌సింగ్ రాష్ట్రానికి వచ్చిపోయినప్పటికీ, చేసింది శూన్యం. సాధారణ సమావేశంలో తెలంగాణా గురించి ఎవరూ మాట్లాడకపోతే బాగుంటుంది అని ఉపన్యాసం దంచడం తప్ప, శృతిమించిన ఎమ్పీలను వ్యక్తిగతంగా మందలించలేదాయన. మీరు చేసింది తప్పు అని కూడా చెప్పలేదు. ఇక ముందు మాట్లాడబాకండి అని మాత్రమే చెప్పాడు. దాని అర్థం ఏమిటో అర్థం కాక సతమతమౌతున్నది ముఖ్యమంత్రి శిబిరం.

ఏది ఏమైనా రాష్ట్రంలో రాజకీయ వుద్రిక్తతలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. వీటిని మొగ్గ దశలోనే తుంచితే అందరికీ మేలు. కానీ ఆ ప్రయత్నం ఏదీ జరగడం లేదు. ముఖ్యమంత్రికి ఢిల్లీ సహకారం అందడం లేదు.

## దిగ్విజయ్ వచ్చాడా - పిలిపించారా?

ఎమ్పీల గొడవను సర్దుబాటు చేయడానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడు దిగ్విజయ్‌సింగ్ తనంతట తానుగా వచ్చాడా, లేక ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి పిలిపించారా అన్న చర్చ జరుగుతున్నది. వివాదం రేకెత్తించింది ఎమ్పీలు కాబట్టి, వారిపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కంటే కేంద్ర సంస్థకే ఎక్కువ అదుపు వుంటుంది కాబట్టి, అధిష్టానం చొరవ తీసుకుని పరిశీలకుడిని పంపడం సహజ పరిణామం. కానీ ఇక్కడ అది జరగలేదని చెప్తున్నారు. ఎమ్పీలు అంత గోల చేస్తున్నా, అది రాష్ట్రానికి చెందిన సమస్య కాబట్టి తమ జోక్యం అనవసరం అనే వుద్దేశంతో అధిష్టానం నిర్లిప్తంగా వుండిపోయిందని; అయితే ఈ గొడవకు అత్యవసరంగా ఫుల్‌స్టాప్ పెట్టకపోతే ప్రమాదమన్న భయంతో ముఖ్యమంత్రి చొరవచూపి, దిగ్విజయ్‌కు విజ్ఞప్తి చేసి, హైదరాబాద్‌కు రప్పించారని చెప్తున్నారు. ఎమ్పీలు తన మాట వినకుంటే పరిస్థితి మరీ సంకటంగా తయారౌతుందనే సంశయంతోనే రాజశేఖరరెడ్డి, దిగ్విజయ్ సింగ్‌ను రంగంలోకి దింపారన్నది పరిశీలకుల భావన. దిగ్విజయ్ అంటే కేంద్ర ప్రతినిధి కాబట్టి ఆయన ఏమి చెప్పినా ఎమ్పీలు ఎదురు తిరగక పోవచ్చుననే నమ్మకంతో ఈ వ్యూహం ఆశ్రయించారు. అయితే ముఖ్యమంత్రి ఆశించినంత స్థాయిలో దిగ్విజయ్ వ్యవహారం నడప

తరువ 7వ పేజీలో





ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మా ప్రియ మిత్రులు శ్రీ కొండూరు శ్రీహరిరెడ్డి గారు, మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ బిరదవోలు ప్రభాకర్‌రెడ్డి గారు, మేనేజింగ్ పార్టనర్

**Novel Nests Pvt. Ltd., Bangalore**

No.53, 27th Main, 1st Cross, 1st Phase, BTM 1st Stage, Bangalore - 560 068.

ప్రథమ వార్షికోత్సవ శుభవేళ మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...

మా మిత్రులు రియల్ ఎస్టేట్ రంగంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాము.

**మందిపాటి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి**
ఛైర్మన్ : జిల్లా గ్రంథాలయ సంస్థ, నెల్లూరు

**మందిపాటి శ్రీకాంత్ రెడ్డి**
Software Engineer, U.S.A